# కృతజ్ఞతాభివందనాలు!

గత తొమ్మిది నెలలుగా 'బాపు ఉత్తరరచన' సంచికల తయారీ కొన్ని వందలమంది సహాయ సహకారాలతోనే సాధ్యపడిందన్నది నిర్వివాదాంశం!

తమకి మాత్రమే స్వంతమయిన ఉత్తర+బొమ్మల సంపదను నలుగురికీ పంచిపెట్టి తమ వితరణ చూపిన వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు!

చి॥ సిద్ధార్ధ నుంచి అసామాన్యులు శ్రీ ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యంగారి వరకూ ప్రతి ఒక్కరూ శ్లాఘనీయులు!

అయినా...
శ్రీయుతులు బి.వి.ఎస్. రామారావు, 'సహృదయ' రామమోహనరావు, వసుంధర, ఇంద్రగంటి శ్రీకాంతశర్మ, డా॥ ఎస్. విజయమోహన్ రెడ్డి, 'శంకు', 'బ్నిం', చిత్రకారుదు సురేష్, శిష్ట్లా జగన్నాథం, అనంత వేణు, ఎం.వి. నారాయణ, గంధం దుర్గాప్రసాద్, ఎం.వి. అప్పారావు, వి3రమణ, మరికొందరు అజ్ఞాత బాపు అభిమానులు కొంచెం బాగా ఎక్కువగానే 'బాపు ఉత్తరరచన'ను, బొమ్మలతో సహా, సుసంపన్నం చేశారు.

బాపుగారి నుంచి లిఖిత పూర్వకంగా కాపీరైట్ పొందిన 'వైకుంఠపాళి' హక్కుదారు శ్రీ ఉపద్రష్ట రామస్వామి శాస్త్రిగారు దాన్ని అందరికీ అందుబాటులోకి తెచ్చినందుకు బహుధా ప్రశంసనీయులు!

ఈ సంచికకు మలిపలుకుగా భాసిల్లిన రచన చేసిన భట్టారం శీనాగారికి అభినందనలు!

పాడడం రాదుగానీ 'ఎందరో మహానుభావులు...' కీర్తన పాడాలనిపిస్తోంది.

వచ్చే సంచిక నుంచీ ధారావాహిక శీర్షిక 'బాపుస్మరణీయం' ప్రారంభమవుతుంది. ఇందులో అందరికీ అందుబాటులో లేని బాపురమణల విశేషాలూ, విన్యాసాలూ + ఉత్తరాలూ నలుగురికీ పంచాలన్నది మా కోరిక!
ఇప్పటిలాగే ఇకముందు కూడా బాపురమణల అభిమానులు తమ సహకారం అందించ గలరన్న నమ్మకంతో...

– సంపాదకుడు

సంపుటి : 15
సంచిక : 5
ఆగస్టు : 2015

# రచన ఇంటింటిపత్రిక

275-279

పేజీలు : 336
వెల : ` 150/-


ముఖచిత్రం :: ముగ్గురు రామభక్తులు :: చిత్రకారుడు : సురేష్


చిరునామా : 1-9-286/2/ P ; "యడ్లపాటివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర);
హైదరాబాద్ - 500 044 :: ఫోన్ : 040 - 2707 1500
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com : Visit : www.rachana.net*



సంపాదకీయం..... 5

బాపు ఉత్తర రచనలు

పేజీలు : 2 ; 115 - 336

## సీరియల్ రచనలు

మరో పుష్కరమ్ - బి.వి.ఎస్. రామారావు 11
అంకుశం - వి. రామలక్ష్మి 54
అమెరి'కాకమ్మ'కబుర్లు
- వంగూరి చిట్టెన్ రాజు 112

## శీర్షికలు

కిరణ్‌ప్రభ కవిత - కరుణాకర్ రేఖాచిత్రం 7
పజిలింగ్ పజిల్ - 275-279
నిర్వహణ : సుధామ 8
సాహితీ వైద్యం - వసుంధర 94

## కథలు

మృత్యుపరిష్వంగం
- సరోజినీ ప్రేమ్‌చంద్ 21
కథాపీఠం కథ ...
విడుపు - పట్టు - కవన శర్మ 28
సమిధ - సలీం 34
కథాపీఠం కథ ...
పసుపుకుంకుమ భూమి
- వేదుల చిన్న వేంకట చయనులు 41
ఆత్మావలోకనం
- జొన్నలగడ్డ రామలక్ష్మి 68
అనువాద కథ ... భోషాణం
- గుజరాతి:శిరీష్ పంచాల్: తెలుగు:పాలెపు బుచ్చిరాజు 77
అనగనగా ఒక మంచి కథ ...
అంగరక్ష
- మల్లాది రామకృష్ణశాస్త్రి 86
అనగనగా ఒక మంచి కథ ...
లలిత పిన్ని
- నండూరి రామమోహనరావు 104


వచ్చే సంచిక నుంచీ ధారావాహిక శీర్షిక.... 'బాపు స్మరణీయం'


The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika. All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**
కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



**'రచన' కార్యాలయం**
**చిరునామా**
1-9-286/2/పి : విద్యానగర్
(రాంనగర్ గుండు దగ్గిర)
హైదరాబాద్ -500 044
ఫోన్ : 040 - 2707 1500

*సంపాదకుడు*
**వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి**
*అసోసియేట్ ఎడిటర్*
'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***


శ్రీరమణ అంటే
చక్కదనాల తెక్కిలింతలు
రంగులరాట్నంపై కిలికింతల సంతలు
కలహాల మగువ కేరింతలు
సన్యాసహంలో పులకరింతలు
మిథునానురాగ వతాంతకాంతలు
తేనెలో చీమల వింత చింతలు
ఆ రమణకు
ఈ రమణ బాపు అక్షింతలు

ఆదిలాబాద్ నుంచి ఇంగ్లండ్ మీదుగా అమెరికా వరకూ ఉన్న బాపుగారి అభిమానులెందరో గత తొమ్మిది నెలలుగా 'బాపు ఉత్తరరచన' కోసం ఎన్నెన్ని రకాలుగానో సాయం పట్టారు. అందరికన్నా మరికొంచెం ఎక్కువగా సాయం పడుతూ, చేయూత నిచ్చింది నిస్సందేహంగా శ్రీరమణగారే!

పాతికేళ్లకు పైగా ఇరవైనాలుగ్గంటలూ ఆ అపురూప ద్వయంతో సాన్నిహిత్యంగా మెలిగీ, ఆ మీదట పరోక్షంగా వారికి చేదోడువాదోడుగా ఉన్న శ్రీరమణగారికి బాపురమణలు ఇచ్చిన కితాబును ఈ సందర్భంగా తలుచుకోవడం మా ధర్మంగా భావిస్తూ...

సాయి **275-279**

ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!

## రచనాభిమానులైన చందాదారులు తరచూ అడిగే ప్రశ్న...

## "మా చందా కాలపరిమితి ఎప్పుడు పూర్తవుతుంది.... ???"

**మీ చందా కాలపరిమితి పూర్తయిందని/పూర్తవుతోందని తెలుసుకోవడానికి సులువైన మార్గం:**

ప్రతీ నెలా మీరందుకునే 'రచన' సంచిక కవరు మీది మీ చిరునామా పైన మీ చందా సంఖ్యతో బాటుగా చందా పూర్తయ్యే/పూర్తయిన సంచిక సంఖ్య ఉంటుంది. ఈ సంఖ్యను మీరందుకున్న సంచిక సంఖ్యతో సరిచూసుకుంటే మీ చందా కాలపరిమితి ఏ సంచిక వరకూ ఉన్నదో / ఏ సంచికతో పూర్తయిందో తెలుస్తుంది. దాని ప్రకారం మీ చందా కాలపరిమితిని తగు విధంగా పొడిగించుకోవడానికి వీలవుతుంది.

**ఎందుకిలా... ?**

ఎప్పటికప్పుడు చందాదారులకి రిమైండర్లు పంపాలంటే శ్రమ, టైము సంగతి అటుంచితే పోస్టేజికి మాత్రమే కొన్ని వందల... వందల రూపాయలు వెచ్చించాల్సి వస్తుంది. అంత ఖర్చును 'రచన' భరించడం కష్టమన్నది రచనాభిమానులకు విదితమే  కదా!... అందుకే ఈ ఏర్పాటు చేయడం జరిగింది. చాలామంది ఈ పద్ధతికి అలవాటు పడినా ఇంకా చాలామంది అలవాటు పడాల్సిన అగత్యముంది.

**'రచన'ను బహుమతిగా పొందుతున్న చందాదారులు :**

ఎందరో రచనాభిమానులు తమ బంధువులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు 'రచనను బహుమతిగా పంపమని చందా కడుతున్న విషయం అందరికీ విదితమే! వారు కట్టిన చందా కాలపరిమితి ముగిసిన మీదట 'రచన' అందుకుంటున్న వారు తమంత తామే చందా కాలపరిమితిని పొడిగించుకోవడం ధర్మం కదా!... కాబట్టి మళ్లీ మొదట కట్టిన వారే పొడిగింపు చందా కూడా కట్టాలనుకోకుండా ఆలోచించి తగు నిర్ణయం తీసుకోగలరు!

బకాయిదారులైన చందాదారులు :

**చందా కాలపరిమితి ముగిసిన చందాదారులు – కారణాలు ఏవైనాగానీ – పొడిగింపుకు అనుకూలురు కాకపోతే కనీసం ఆ విషయం మాకు తెలియజేస్తే ఇక మీదట వారికి పత్రిక పంపడం నిలుపు చేస్తాము.**

చెక్కులు/డి.డి.లు/ఎం.ఒ.లు పంపే చందాదారులకు సూచనలు :

– చెక్కుల మీద కేవలం **M/s. RACHANA** అని మాత్రమే రాయాలి. ముందుగానీ, తర్వతగానీ ఏవిధమైన విశేషణాలూ (**the Editor ; payable at Hyderabad ; Telugu monthly etc., etc.,**) రాయకూడదు. అలా రాసిన చెక్కులను బ్యాంకు అంగీకరించదు.

**- Payable at Hyderabad** అన్నది డి.డి.లకు మాత్రమే వర్తిస్తుందని గమనించగలరు.

– ఎం.ఒ.లలో అవి పంపేవారి వివరాలేమీ స్పష్టంగా పోస్టల్ వారు రాయరు. అంచేత ఎం.ఒ.లు పంపేవారు విధిగా పూర్తి వివరాలతో ఉత్తరం కూడా రాయాలి. ఉభయుల సౌలభ్యం కోసం అందరూ ఉత్తరాలలో తమ ఫోన్ నెం. రాయగలరు.

**275-279 (ఆగస్టు, 2015) సంచిక వరకూ చందా కాలపరిమితి పూర్తయిన వారందరికీ ఆ వివరాలు తెలుపుతూ, ఎంత సొమ్ము పంపడం సమంజసమో సూచిస్తూ ఉత్తరాలు రాయడం జరిగింది. ఖర్చు తడిపి మోపెడయింది. అది వేరే సంగతి!**

**విదేశీ చందాదారులకు ఇలా రాయాలంటే ఖర్చు తడిపి 'మోపెడు'తో సరిపెట్టుకోదు - 'విమాన' మంతవుతుంది. ఆ కారణంగా వారంతా తమ ఇ-మెయిల్ 'ఐడి'లు తెలియజేస్తే బకాయి వివరాలు తెలియజేయగలమని మనవి.**

**ఈ విషయమై చందాదారులందరూ పెద్ద మనసు చేసుకుని తక్షణం స్పందించి, సహకరించగలరని ఆశిస్తూ...**

*– సంపాదకుడు*






## చందాదారులు కండి!
## కొంత సొమ్ము ఆదా చెయ్యండి!

**విడి ప్రతి వెల : రు. 30/- :: US $ 7**

**స్వదేశీ చందా వివరాలు :**

24 సంచికలకు :: రు. 700 మాత్రమే!
(రు. 20 ఆదా!)

36 సంచికలకు :: రు. 1050 మాత్రమే!
(రు. 30 ఆదా!)

48 సంచికలకు :: రు. 1400 మాత్రమే!
(రు. 40 ఆదా!)

60 సంచికలకు :: రు. 1750 మాత్రమే!
(రు. 50 ఆదా!)

100 సంచికలకు :: రు. 2800 మాత్రమే!
(రు. 200 ఆదా!)

జీవిత చందా : రు. 7000 మాత్రమే!

**విదేశీ చందా వివరాలు :**

**సర్ఫేస్ మెయిల్ ద్వారా**

12 సంచికలకు - US $ 66 (US $ 18 ఆదా!)
60 సంచికలకు - US $ 330 (US $ 90 ఆదా!)
జీవిత చందా - US $ 400

**ఎయిర్ మెయిల్ ద్వారా**

12 సంచికలకు - US $ 105 (US $ 18 ఆదా!)
60 సంచికలకు - US $ 368 (US $ 90 ఆదా!)
జీవిత చందా - US $ 450

గమనిక : విదేశీ చందాదారులు తమ చందాను రూపాయలలో కూడా చెల్లించవచ్చును.

## చందా కూపను

(కొత్త / బహుమతి / పొడిగింపు చందా)

పేరు :..............................................................................................

పత్రిక పంపవలసిన
పూర్తి చిరునామా :

..............................................................................

..................................................................................................

..................................................................................................

..................................................................................................

☐☐☐☐☐☐

Sub. Code No. ☐☐☐☐

Amount ` ...................................................................

D.D/Cheque/M.O. No : ......................... Date.................

To be drawn in favour of "**M/s. RACHANA**" payable at **HYDERABAD.** For outstation cheques please add ` **50/-** (for amounts upto ` 1000/-) and ` **.65/-** (for amounts above ` 1000/-) towards Bank collection charges.

Receipt No. :

Date : Siganture

రచన ఇంటింటి పత్రిక

275-279

1-9-286/2/P,
రాంనగర్ గుండు దగ్గర; విద్యానగర్,
హైదరాబాద్ - 500 044
ఫోన్ : 040 - 27071500

Your e-mail ID : ..................................................................





# బాపు ఉత్తర రచన

గత తొమ్మిది నెలలుగా ఈ శీర్షిక ప్రచురింపబడుతోదన్నది

రచనాభిమానులందరికీ విదితమే!

ఇటీవల చందాదారులు కానివారు చాలామంది

ఈ సంచికలన్నీ కావాలని అడగడం ఎక్కువైంది.

ఆ కారణంగా లభ్యమైనంతవరకూ ఈ తొమ్మిది సంచికల సెట్‌లను

తయారుచేయడమైనది.

తొమ్మిది (అక్టోబరు-నవంబరు, 2014 నుండి ఆగస్టు, 2015 వరకు)

సంచికలు కావలసిన వారు ` 550/- పంపితే

రిజిష్టర్డు పోస్టులో పంపగలము.

Multi-City Cheque/DD to be drawn in favour of **"RACHANA"** payable at "Hyderabad" and sent to :1-9-286/2/P. Vidyanagar, Hyderabad - 500 044

# బాపు



# ఉత్తర రచన

## తొమ్మిదవ భాగము

# పొగడ్త



### అనుకోకుండా...

*2006*లో ఓ రోజు బాపుగారు "బంగారం సింగారం సంపాదించి పెట్టగలరా?" అనడిగారు – ఫోన్లో.

"అదొక్కటే కాదండీ – ఓ ముప్ఫయ్‌కి పైగా మీ బొమ్మల కథలున్నాయి నా దగ్గర – అవన్నీ స్కాన్ చేసి పంపుతాను. అవన్నీ కలిపి ఓ పుస్తకంగా వస్తే బాగుణ్ణనీ, ఛాన్స్ దొరికి ఆ పుస్తకాన్ని వెయ్యగలిగితే మహా గొప్పగా ఉంటుందనీ చంద్రతో ఏడెనిమిదేళ్ళుగా అంటూ వస్తున్నాను...." – నా జవాబు.

మర్నాటికి ఆ పుస్తకాన్ని నేను వేస్తే అభ్యంతరంలేదని బాపుగారు అనడంతో ఈ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టడం జరిగింది. చేతిలో పైసా లేదు. ఎలా? మా ప్రింటర్ 'చరిత' సుబ్బయ్యగారితో ఈ విషయం చెప్తే, "తప్పకుండా చేద్దాం సార్! ఎప్పటిలాగే నా సాయం తప్పక ఉంటుంది" అని భరోసా యిచ్చారు. అదిగో! అప్పుడు మొదలైంది అప్పారావు అప్పుల వేట. ప్రచురణకు ముందు కొనుగోలు పథకం ప్రకటించాను – కనీసం పేపరు ఖర్చు అయినా సమకూరక పోతుందా అని. ఫలితం ఆశించినంత ఆశాజనకంగా లేక పోయినా మరీ నిరాశను మిగల్చలేదు.

ఇక అసలు పని మొదలైంది – ఎక్కడెక్కడో బైండ్స్‌లో దాక్కున్న లంకెబిందెల్ని వెలికి తీసే పని ప్లన్ ఇతరుల దగ్గర దొరుకుతాయేమోనని ప్రయత్నించడం. ముందుగా నా వద్ద వెంటనే లభ్యమైన వాటిని స్కాన్ చేసి 330 పేజీలు బాపు గారికి పంపడం జరిగింది.

వాటిలో వేటిని ఉంచాలో, ఉంచకూడదో నిర్ణయించి వరుస క్రమం వేసి పెట్టమని కోరాను. రెండో బాధ్యతను నేనే తీసుకోవాలన్నది వారి నిర్ణయం. శిరసావహించక తప్పలేదు.

ఐదారు కాంబినేషన్స్ వేసి చివరికి రూపకల్పన చేయడం జరిగింది. 'ఈ వరుసక్రమం ఇలాగే ఎందుకు? అవెందుకు వేశారు? ఇవెందుకు వెయ్యలేదు?' లాంటి ప్రశ్నలు చాలానే వస్తాయి, సహజంగా! ఏదో నా పరిమిత జ్ఞానాన్ని ఉపయోగించి నాకు నచ్చిన రీతిలో ఈ పుస్తకాన్ని తయారు చేశాను. వేవ్‌లెంగ్త్ సరిపోయిన వాళ్ళు 'ఓహో' అంటారు. లేనివాళ్ళు 'ప్చ్!' అని చప్పరించేస్తారు. అంతే!

### అనుకోకుండా...

పుస్తకం తయారీ చివరి దశలో ఉండగా *'అంకితం'* పేజీ అందింది. మామూలుగా ఏం రాశారో, ఎవరి కోసం రాశారో అనే ఉత్సుకతతో చదువుతూ.... చదువుతూ.... చివరికి వచ్చేసరికి నిశ్చేష్టుణ్ణి అయిపోయాను. బుర్రంతా బ్లాంక్‌గా అయిపోయినట్ల యింది. సిగ్గుతో మనసు కుంచించుకుపోయింది. ఓ సామాన్య అభిమాని మీద ఈ మహానుభావులెందుకింత భారం మోపారు అనే మీమాంశ! నా సాహిత్య జీవితంలో ఈ క్షణాలు అత్యంత చిరస్మరణీయాలై నిలిచిపోతాయి. ఈ సందర్భంలో జంధ్యాలగారి డైలాగు ఉచ్చరించక తప్పదు.

*'శిరసు వంచి పాదాభివందనం చేస్తున్నాను!'*

*('బాపు బొమ్మల కథలు' పుస్తకం నుంచి... సంక్షిప్తంగా)*

✪ ✪ ✪

ఇప్పుడీ ప్రస్తావన ఎందుకు తీసుకురావాల్సి వచ్చిందంటే – బాపురమణగారలు ఇచ్చిన అంకితాల్లో ఇదే సుదీర్ఘమైనది నేననుకుంటున్నాను కాబట్టి! బహుశః క్లుప్తంగా రాస్తే నా బుర్రలో సరిగా నాటుకోదనుకుని ఉండిఉంటారేమో!

ఇంత గొప్పని మరోసారి అందరితో పంచుకోవాలన్న దుగ్ధను దూరం చేసుకోలేకపోవడం మరో కారణం!

– శాయి

# అంకితం

ఆనాటి రాత గీతల ముచ్చట్లు
ఈనాటికీ సద్దుమణగని చప్పట్లు
కితకితలు పకపకలు
మందహాసాలు అట్టహాసాలు
పలకరింతలు పులకరింతలు కలవరింతలు హా!వ్వరింతలు
పొగరు విగరు వగరు గుసగుసలు నసనసలు రుసరుసలు
జేగంటల మోతలు జలగంటల సవ్వళ్లు
అందెల చప్పుళ్లు గాజుల గలగల్లు
తొలుపోకిరీళ్లు ఊరేగివ్వళ్లు
ముద్దుల మహత్యాలు - కహవ్వాలు
పుట్టలంటి పెట్టెల్లో వెదివెది
ఒక్కొక్కటే పైకి తీసితీసి
పాతికవేల రోజుల రాత గీతలతో
పూతరేకులు చుట్టిపెట్టి
ప్రేమాభిమానాలు కలబోసి
బాపు రమణల జీయుంటు సృష్టికర్తకి
కర్పూర తాంబూలం అందిస్తున్న
కళాభిమానీ! స్నేహశీలీ!
స్నేహమయీ! రచనమయీ!
నీకు స్నేహ చందనములందిన
వందనాలు వేలువేలు!

— బాపు. రమణ

# తెగడ్త







## ముందుగా నాలుగు మాటలు

శ్రీకృష్ణదేవరాయలు తన కొలువులో నెలకొన్న అష్టదిగ్గజాల ద్వారా తెలుగు సాహితీ సౌరభాల్ని పండించాడు. రాయలవారితో సహా వారందరూ అద్భుత కావ్యాలు రచించినవారే! ఆ రచనల ద్వారా సరస్వతీ సాక్షాత్కారం పొందినా రాయలవారికి తెనాలి రామకృష్ణుడంటే మక్కువ ఎక్కువట! ఎందుకుట? తన వికట కవిత్వంతో రాయలవారిని అలరించడమే అందుక్కారణం!

ప్రప్రథమ భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ 'శంకర్స్ వీక్లీ'లో తన మీద 'శంకర్' వేసే కార్టూన్లు చూసి ఉడుక్కోకుండా హాయిగా నవ్వుకుని ఆయన్ని చాలా సందర్భాల్లో అభినందించారట కూడా!

రోజుకి ఇరవై గంటలు కష్టపడి పనిచేసే ఓ ప్రసిద్ధ పారిశ్రామికవేత్త, టెన్షన్స్ భరించలేక ఓ మానసిక వైద్యుణ్ణి సంప్రదించాడట. ఆ కష్టజీవిని ట్రాన్స్‌లోకి తీసుకెళ్ళడం – తదాది పరీక్షలు చేసి ఆ వైద్యుడు ఆయనకో ఖర్చులేని మందు చీటీ రాసిచ్చాడట. అందులో ఏముందంటే – *"రోజూ ఓ ఐదు నిమిషాలు అద్దం ముందు నుంచుని మీ మొహాన్ని కోతిలా, పిల్లిలా రకరకాల భంగిమల్లో చూసుకుంటూ ఉండండి"* అని. ఆయనలాగే వారం రోజులు ఆ 'మందు' వాడి ఆ వైద్యుడికో లక్ష రూపాయలు బహుమతిగా పంపాడట! ఎందుకు అన్నది ఎవరికి వారే ఊహించుకోవాలి!

ప్రతిరోజూ పేపర్ చూసేవాళ్ళలో నూటికి తొంభై తొమ్మిది మంది ముందుగా చూసేది పాకెట్ కార్టూన్!

*అదీ కార్టూన్‌కున్న శక్తి!!!*

విషాదం నుంచి హాస్యం పుడుతుందని నిరూపించిన వారు చార్లీచాప్లిన్, లారెల్ అండ్ హార్డీ, రాజ్‌కపూర్ మరియు మన రేలంగి! *"రేలంగోడున్నాడ్రోయ్! పదండి పోదాం"* అని పొలోమని జనం సినిమాలకి ఎగబడేవారు. అదీ హాస్యానికి మనవాళ్ళు వేసిన పెద్దపీట!

ఎంత మంచి పత్రికయినా కార్టూన్లుంటే దాని కున్న విలువే వేరు! చాలామంది పాఠకులు అందులోని రచనలు చదివే ముందు పేజీలు తిరగేసి కార్టూన్లు చూసుకుని హాయిగా నవ్వేసుకుని, ఆ మీదట సీరియస్‌గా కథలు గట్రా చదువుతూ మళ్ళీ మధ్య మధ్య చూసిన కార్టూన్లనే మళ్ళీ చూసి నవ్వుకుంటూ ఉంటారన్నది జగమెరిగిన సత్యమే గదా!

కార్టూన్ వేయడం ఒక్కో సందర్భంలో ఎంత చులాగ్గా కొన్ని నిమిషాల్లో అయిపోతుందో, ఒక్కోసారి గంటలు, రోజులు కూడా తీసుకుంటుంది. పాఠకుల పెదవుల మీద ఒక్కక్షణం మెరిసే చిరునవ్వు కోసం కార్టూనిస్టు పడే తపన అతనికే తెలుస్తుంది. అతన్ని బాగా తెలిసినవారికీ తెలుస్తుంది. కొన్ని కార్టూన్లు సన్నగా చిర్నవ్వు నవ్విస్తాయి; మరికొన్ని 'హ... హ... హ' అని బిగ్గరగా నవ్విస్తాయి. ఇంకొన్ని నవ్విస్తూనే చెర్నాకోల ఝుళిపిస్తాయి. ఐతే, భావుకతతో మన ముందుకొచ్చే కార్టూనులు అరుదు. అలాంటి కార్టూనొకటి –




చిత్రకారుడు శ్రీ బాపుగారే!

మురళీలోలుడు శ్రీకృష్ణుడు. అమరగాయకుడు 'ర'సాలూరు రాజేశ్వరరావు, *'పాట పాడుమా కృష్ణా! పలుకు తేనె లొలుకు నటుల'* అంటే, *'నీ అంత హాయిగా నే పాడగలనా! నే మురళి నూదెద, నీవె పాడుము పాట'* అంటున్నాడు కృష్ణుడు.

రాజేశ్వరరావుగారి పాట మీద బాపుగారికున్న మక్కువకు పరాకాష్ఠ ఇది!

అదిగో, అందుకే 'రచన' పత్రిక కూడా తొలినుంచీ

కార్టూన్లకు సముచిత గౌరవ స్థానాన్నిస్తూ వస్తోంది. 'రచన'ను ఇన్నేళ్ళుగా తమ హాస్యప్రవృత్తితో సుసంపన్నం చేస్తూ వస్తున్న కార్టూనిస్టులందరికీ పేరు పేరునా కృతజ్ఞతాభివందనాలు!

కథా సంకలనాలు, కవితా సంకలనాలు మనకి సుపరిచితాలు. అలాగే 'కార్టూన్ సంకలనం' ఎందుకు తేగూడదు అనే ఆలోచన చాలా ఏళ్ళుగా నలుగుతోంది. కొందరు కార్టూనిస్టుల వ్యక్తిగత సంపుటాలు వచ్చేయి. అయితే వివిధ కార్టూనిస్టుల సంకలనం ఇంతవరకు వచ్చిన దాఖలాలు లేవు.

ఏ పని చేయాలన్నా కొన్ని పరిమితులకు లోబడే చేయడం తప్పనిసరి! అందుకే 'రచన'లో ప్రచురింపబడిన కార్టూన్లతో మాత్రమే ఈ సంకలనం తేవడం జరిగింది. ఇందులోని 78 మంది కార్టూనిస్టులే కాక ఇంతకు రెట్టింపు మంది కార్టూనిస్టులు మనకున్నారు. మిగతా కార్టూనిస్టుల కార్టూన్లతో ఇలాంటి మరికొన్ని సంకలనాలు రావాలన్నది ఆకాంక్ష!

తెలుగు పత్రికా ప్రపంచంలో 'కార్టూన్'కి గుర్తింపు తెచ్చింది శ్రీ బాపుగారే అనడంలోనూ, వారి ప్రభావం ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కార్టూనిస్టులందరి మీదా ఉందనడంలోనూ అతిశయోక్తి లేదన్నది అందరూ ఒప్పుకునే సత్యం! అందుకే కార్టూనిస్టులందరికీ శ్రీబాపుగారు గురుతుల్యులు!

ఇంతమంది కార్టూనిస్టుల కార్టూన్ కదంబానికి పెద్ద మనసుతో ముఖచిత్రాన్ని వేసిపెట్టిన శ్రీ బాపుగారికి కృతజ్ఞతాభివందనాలు!

'తెలుగు కార్టూన్'ని గుర్తుచేసుకునే ప్రతి సందర్భంలోనూ తొలి తెలుగు కార్టూనిస్టు శ్రీ తలిశెట్టి రామారావుగారు గుర్తుకు రావడం, వారికో నమస్కారం పెట్టుకోవడం అన్నది కార్టూనిస్టులందరికీ తప్పనిసరి అయిన గురుతర బాధ్యత! వారి గురించి తెలిసింది చాలా తక్కువ. 'ఆంధ్రపత్రిక' వారు వారి గురించి ఒకసారి ఇలా రాశారు :

*తొలి తెలుగు కార్టూనిస్టంటే ఎవరు? తెలుగువాడైన మొదటి వ్యంగ్యచిత్రకారుడో, లేదా తెలుగులో వెలువడిన మొదటి వ్యంగ్యచిత్రాన్ని చిత్రించినవాడో అయి ఉండాలి.*

*గుహల్లోనూ, శిలాఫలకాల మీదా హాస్యరసస్ఫోరకాలైన చిత్రాలను వేసినవారు చాలామంది ఉన్నారు. ఈనాడు వ్యంగ్య చిత్రమని మనమనుకొంటున్న ధోరణిలో పత్రికా ముఖంగా తమ చిత్రాలను ప్రదర్శించినవారు శ్రీ తలిశెట్టి రామారావు గారు.*

*శ్రీ రామారావుగారి తండ్రి 1909లో మరణించారు. పేద కుటుంబాన్ని పోషించేందుగ్గాను, రామారావుగారి తల్లి దుస్తులు కుడుతూ ఉండేది.*

*1911వ సంవత్సరంలో డాక్టర్ గిడుగు సీతాపతిగారు జయపురం హైస్కూలులో హెడ్మాస్టరుగా ఉన్నప్పుడు రామారావుగారు వారికి విద్యార్థిగా ఉండేవారు.*

*జన్మతః రామారావుగారు చిత్రకారులు. వారి వ్రాసిన కొన్ని బొమ్మలు సీతాపతిగారు చూశారు. వారిలోని ప్రతిభను గుర్తించారు. ఆ రోజుల్లో, చిత్రకళ నేర్చుకొనగోరేవారికి కొన్ని నమూనా పుస్తకాలు ఉండేవి. 'ఆగ్స్‌బర్గ్' డ్రాయింగ్ పుస్తకం రామారావుగారికిచ్చింది కూడా సీతాపతిగారే!*

*మొట్టమొదటగా రామారావుగారు వ్యంగ్యచిత్రాలను వేయలేదు. మామూలు బొమ్మలను వేసేవారు. అవి నిశ్చలన చిత్రాలు. అలా ఉండకూడదనీ బొమ్మల్లో 'కదలిక' ఉండాలనీ, అప్పుడుగానీ చూపరులను అవి ఆకర్షించవనీ గిడుగువారు చేసిన సూచనను, తలిశెట్టివారు ఆమోదించారు. వ్యంగ్యచిత్రాలను వేయాలన్న ఊహ తమకు 'ఆగ్స్‌బర్గ్' పుస్తకాలు చూసిన తరువాతనే కలిగిందని వారొకచోట వ్రాశారు కూడాను. కార్టూన్‌లు వేయడం ప్రారంభించాక రామారావుగారు తొలిసారిగా వేసిన కార్టూన్ గిడుగు సీతాపతిగారిదే!*

*పర్లాకిమిడిలో ఇండర్మీడియట్, విజయనగరంలో బి.ఏ. చదివారు. జయపురం మహారాజా శ్రీ విక్రమదేవవర్మగారి ఆర్థిక సహాయంతో బి.ఎల్. చదివారు. పార్వతీపురంలో ప్రాక్టీసు ప్రారంభించారు. భుక్తి కోసం న్యాయవాదవృత్తిని చేసినా వారి ధ్యాసంతా వ్యంగ్యచిత్రాల మీదనే ఉండేది.*

*ప్రఖ్యాత మాసపత్రిక 'భారతి'లో వారి కార్టూనులు చాలా ప్రచురింపబడ్డాయి.*

*విక్రమదేవవర్మగారికి తలిశెట్టివారంటే చాలా అభిమానం. ఆ కారణంగానే కావచ్చు రామారావుగారిని అసిస్టెంట్ దివాన్‌గా నియమించారు.*

తెలుగువారిలో మొదటి కార్టూనిస్టు శ్రీ తలిశెట్టి రామారావుగారే!

అందుకే...



*శ్రీ తలిశెట్టి రామారావుగారికి*
*ఈ కార్టూన్ కదంబం అంకితం!*

*– 'రచన' శాయి (సెప్టెంబరు, 2002)*
('రచన కార్టూన్లు'కి ముందుమాట)

✪ ✪ ✪

ఈ కార్టూన్ పుస్తకం కవర్ పేజీ పూర్తయిన తరువాత



20-07-02

శ్రీ బాపుగారికి:

నమస్కారములు.

మీరు కోరినట్లుగా 'గంగావతరణం' బొమ్మ కాపీలు పంపుతున్నాను.

మీ

శాయి.



Sri Sai
Rachana
1-9-286/3
Vidyanagar
HYDERABAD
500044









రవీంద్ర రాధాకృష్ణులు

(విశాఖపట్టణమున)

బాపుగారికి పంపడం జరిగింది.

వెనుక అట్ట మీద కార్టూనిస్టులందరి పేర్లూ ఆంగ్ల అక్షరాది క్రమంలో వేయడం జరిగింది. అందులో 'బి'లో వారి పేరు రెండోదిగా వచ్చింది.

అది చూసి వెంటనే ఫోన్ చేసి, "ఏమండీ ఆల్ఫా బెటికల్ ఆర్డరు వేయడం కూడా రాదా?" అవటాని కోప్పడ్డారు.

ఆ ఆర్డర్ని వారన్న ప్రకారం సవరించి, వెంటనే సంజాయిషీ జవాబు రాసేను.

దానికి వెంటనే జవాబు రాసేరు – రెండు చిన్న స్టికర్ చీటీల మీద.

ఒకటి *'గంగావతరణం'* కాపీలు పంపినందుకు.

మరొకటి 'ఆల్ఫాబెటికల్' ఆర్డరు గురించి. దానితోపాటు ఏదో పాత పుస్తకంలోంచి కాపీ తీసి ఓ అపురూపమైన ఫొటో పంపించేరు.

అది నాకు చేరకముందే ఫోన్ చేసి 'నేనే పొర పడ్డానండీ' అన్నారు. అది వారి సంస్కారం!

అది వేరే విషయం!

ఇప్పుడింతకీ ఈ ప్రస్తావన ఎందుకంటే అలా అందరి కార్టూన్ల పుస్తకం వేయడాన్నీ, మీదుమిక్కిలి దాన్ని శ్రీ తలిశెట్టి రామారావుగారికి అంకితమివ్వ డం వారికి చాలా నచ్చిందిట.

ఇంతకీ చెప్పొచ్చేదేమిటంటే బాపుగారు తన కనిపించిన విషయాన్ని ఎదుటివారితో వెంటనే అనేసేవారు.

ఏదేనా పొరపాటున అంటే అంత తొందర గానూ సవరించుకునే వారు.

అదీ ఆయన విలక్షణత్వం!

– శాయి





# సీతకళ్యాణం

**బా**పు 'సీతాకల్యాణా'నికి ప్రపంచమంతా పేరొచ్చింది.

సంగీతభరిత దృశ్యకావ్యంగా తీర్చిదిద్దారు. లండన్, చికాగో ఫిలిం ఫెస్టివల్స్‌లో ఆ చిత్రాన్ని చూసిన ప్రేక్షకులు నిలబడి సగౌరవంగా కరతాళ ధ్వనులు చేశారు. ఆ చిత్రానికి అయిన ఖర్చు తెలుసుకుని మరింత ఆశ్చర్యపోయారు.

ఇందులో ప్రతి శాఖని బాపు తన విశేష అనుభవంతో పర్యవేక్షించారు.

'సీతాకల్యాణం'లో కనువిందు చేసింది 'గంగావతరణం' ఘట్టం. అప్పటికే 'స్పెషల్ ఎఫెక్ట్స్' శిల్పంలో నైపుణ్యంగల రవికాంత్ నగాయిచ్‌ని ఈ చిత్రానికి నియమించుకున్నారు. నలభై సంవత్సరాల నాడు కంప్యూటర్లు లేవు. కంప్యూటర్ గ్రాఫిక్స్ మాట కూడా రాలేదు. కాని బాపు అనేక హాలీవుడ్ చిత్రాల నిర్మాణంలో వారనుసరించిన విధానాలు, తెర వెనుక పరిజ్ఞానంపై స్టడీ చేసి ఉన్నారు. అంతగా సాంకేతిక పరిజ్ఞానం లేని ఆ రోజుల్లో, ఆ విజువల్ ఎఫెక్ట్స్‌ని ఎలా సాధించవచ్చో బాపు శోధించారు. అంతకు ముందు 'సంపూర్ణ రామాయణం'లో కుంభకర్ణుడిని నిద్ర లేపడం లాంటి ట్రిక్ వర్క్‌ని చేయించారు. అవి కూడా చేసింది రవికాంతే!

గంగావతరణానికి ముందుగా తన గీతల్లో ఒక దృశ్యాన్ని తయారు చేసుకున్నారు. వాటిని దశలవారీగా ఎలా షూట్ చెయ్యాలో ఒక పక్కా ప్రణాళిక సిద్ధం చేశారు. అలాగే చిత్రీకరించి, ప్రసాద్ లాబోరేటరీలో అప్పటికి అందుబాటులో ఉన్న టెక్నిక్స్‌ని ఉపయోగించి ఫలితాలు రాబట్టారు.

దేనికైనా ముఖ్యం 'కామన్ సెన్స్' అంటారు బాపు.

బాపు కళాదృష్టికి రవికాంత్ నైపుణ్యం తోడైంది.

అదే 'సీతాకల్యాణం'.

ఎన్.టి.ఆర్. హయాంలో విడియో పాఠాలు పైలట్ ప్రోగ్రామ్ చేస్తూ, మళ్లీ రవికాంత్ నగాయిచ్ స్టూడియోలో ఆయనతో పని చేశాం. అప్పుడు ఈ 'స్పెషల్ ఎఫెక్ట్స్ స్కెచ్ బుక్' నా చేతికి వచ్చింది. పదిలంగా దాచుకున్నాను. ఇదీ దీని కథ!

– శ్రీరమణ

---

**బా**పుగారు 'సీతాకళ్యాణం' సినిమాలో స్పెషల్ ఎఫెక్ట్స్ బాధ్యతను అప్పజెప్పిన రవికాంత్ నగాయిచ్‌గారి కోసం రకరకాల సూచనలనూ, రేఖావిన్యాసాలనూ చేసిన 'స్క్రాప్ బుక్'ని ఇస్తూ శ్రీరమణగారు, 'ఇందులో కొన్నయినా వేస్తే బావుంటుందేమో చూడండి' అన్నారు. చూద్దును గదా... అదొక అపురూప సంపద అని నా మటుకు నాకు అనిపించింది.

'సీతాకళ్యాణం' సినిమాలో అనేకానేక సందర్భాలలో స్పెషల్ ఎఫెక్ట్స్ వాడేరు. రామలక్ష్మణులకు అస్త్ర శస్త్రాలను ఉపదేశించే సన్నివేశం, యాగరక్షణ, వామనావతారం, విశ్వామిత్రుని కథ మొదలైనవి మనల్ని ఆకట్టుకుంటాయి. వీటి చిత్రీకరణ కోసం ఎన్నో స్కెచెస్ వేశారు బాపు. వీటన్నింటికీ తలమానిమైంది 'గంగావతరణం'. దీని కోసం ఏకంగా 20 పేజీలలో 69 బొమ్మలు వేశారు. ఇంతా చేస్తే ఆ సన్నివేశం కేవలం రెండున్నర నిమిషాలు మాత్రమే! అయినా ఆదో పరమాద్భుత మనోహర సుందర స్వప్నం! ఇంతచేసీ రవికాంత్‌గారు ఉరుకులెత్తే గంగను చాక్‌పీస్ పొడితో రూపొందించారని తెలిసినప్పుడు అవాక్కవడం మనందరి వంతైంది!

'స్క్రాప్ బుక్' కోసం బాపుగారు మంచి డ్రాయింగ్ పేపర్‌గానీ–పెన్నులుగానీ వాడలేదు. చిన్నపిల్లలు వాడే సాదాసీదా నోట్‌బుక్‌లో ఎర్రటి బాల్‌పెన్‌తో సవ్యసాచిలా విన్యాసాలు చేసేరు.

ఆ వంద పేజీల నోట్‌బుక్ అట్టమీద శివుడి బొమ్మ ఉండడం యాదృచ్ఛికం!

అందుకే బాపుగారి 'స్క్రాప్ బుక్'ని సంపూర్ణంగా రికార్డు చేయడం తప్పనిసరనిపించింది, ఎవరేమనుకున్నా!

చిన్న కొసమెరుపేమిటంటే 'సీతాకళ్యాణం'లో గురువు దగ్గిర అస్త్ర శస్త్రాలను నేర్చుకునే సన్నివేశంలో చిన్న రాముినిగా కనిపించినది... ముందు పేజీల్లో...

– శాయి



Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai :: Phone : 2707 1500
Corporate Office Address : "YADLAPATI's HOME"; 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044
Printed at Charita Impressions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020